జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

# కావలెను

ప్రజాజ్యోతి తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

**కరీంనగర్ జిల్లా :** తిమ్మాపూర్, గన్నేరువరం, వీణవంక, హుజురాబాద్ రూరల్

**రాజన్న సిరిసిల్ల జిల్లా :** వేములవాడ టౌన్, రుద్రంగి, చందుర్తి, ఇల్లంతకుంట

**పెద్దపల్లి జిల్లా :** జూలపల్లి, ఎలిగేడు, 8 ఇన్క్లైన్ కాలని, పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి రూరల్, మంథని రూరల్

**జగిత్యాల జిల్లా :** గొల్లపల్లి, రాయికల్, మేడిపెల్లి, కథలాపూర్, ఇబ్రహీంపట్నం, ధర్మపురి, పెగడపల్లి, బుగ్గారం, సారంగాపూర్, వెల్గటూర్.

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాజ్యోతి
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.

పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం 27-10-2025 పేజీలు : 13

## అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

- అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీ పట్టివేత - జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్

5

### మద్యం దుకాణాలకు నేడే లక్కీడిప్

# అదృష్ట జాతకులెవరో?

కరీంనగర్ బ్యూరో,అక్టోబరు 26 :

మద్యం దుకాణాలకు నేడు లక్కీడిప్ నిర్వహించనున్నారు. లక్కీడిపలో దుకాణాలను దక్కించుకునే అదృష్ట జాతకులెవరో తేలనుంది. నెల రోజులపాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మద్యం దుకాణాలకు ఎక్సైజ్ శాఖ టెండర్లు నిర్వహించింది. ఈసారి టెండర్లు వేసేందుకు వ్యాపారుల నుంచి పెద్దగా స్పందన లేకపోవడంతో ప్రభుత్వం గడువు ముగిసిన తరువాత మరో 5 రోజులపాటు పొడిగించింది. అయినా గతంతో పోలిస్తే చాలావరకు టెండర్లు తగ్గాయి. సోమవారం అన్ని జిల్లాల కలెక్టరేట్ సమీకృత భవనాల్లో కలెక్టర్‌ల ఆధ్వర్యంలో లక్కీడిప్ నిర్వహించనున్నారు. వ్యాపారుల స మక్షంలోనే లక్కీడిప్ తీస్తారు. దుకాణాలు వచ్చిన వారు ఆయా ప్రాంతంలోని లైసెన్స్ ఫీజులో 1/6వ వంతు అక్కడే చెల్లించాల్సి ఉంటుంది.







### ఎన్నికల లబ్ధి కోసమే

# కాంగ్రెస్‌పై నిందలు

- వ్యక్తిగత విమర్శలు చేయడం సిగ్గుచేటు
- శ్రీధర్ బాబు పై అనవసరపు వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం
- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

3 లో..

# రైతులు ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించవద్దు

**మార్కెట్ చైర్మన్ మహేష్**



**చొప్పదండి, అక్టోబర్ 26(ప్రజా జ్యోతి):**
రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకొని మద్దతు ధర పొందాలని చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారు.మండలంలోని భూపాలపట్నం, వెదురుగట్ట, రాగంపేట, రేవెల్లి, కుర్మపల్లె గ్రామాల్లో ఐకెపి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఆయన ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజాన పురం చందు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మాజీ ఎంపీపీలు మునిగాల చందు, కృష్ణ హరి, కడారి శంకర్, గుర్రం రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం బాగా లేదు..స్వగామానికి వస్తా

**-గల్ఫ్ బాధితుడి కన్నీటి పర్యంతం-ఆదుకోవాలని వేడుకోలు**



**తంగళ్ళపల్లి అక్టోబర్ 26:(ప్రజా జ్యోతి):**బతుకు దెరువు కోసం ఎడారి దేశానికి వలస వెళ్లిన ఓ పేద బిడ్డ ఆరోగ్యం సహకరించడం లేదని.. తనను స్వగ్రామానికి వచ్చేలా ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని సోషల్ మీడియా వేదికగా వేడుకోవడం చర్చనీ అంశంగా మారింది.. వివరాల్లోకి వెళితే.. తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన బాలసాని సత్తయ్య ఇటీవల బతుకు జరుగు కోసం గల్ఫ్ దేశానికి వలస వెళ్లాడు. అయితే పొట్ట కూటి కోసం దేశం కానీ దేశం వేస్తే ఆరోగ్యం క్షీణించి పనిచేసే పరిస్థితి లేదని, తిరిగి ఇంటికి రావాలంటే డబ్బులు లేని పరిస్థితి ఉందని వాపోయాడు. ఇక్కడ పనిలో చేరిన కంపెనీకి డబ్బులు చెల్లించడంతోపాటు స్వదేశానికి వచ్చేందుకు టికెట్ కోసం డబ్బులు లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో పడినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. దాతల స్పందించి తనను స్వదేశానికి రప్పించేలా చొరవ తీసుకోవాలని కన్నీటి పర్యంతమవుతూ సోషల్ మీడియా లో వేడుకున్నాడు.

# బీసీ ఫెడరేషన్ నియోజకవర్గం ఇన్చార్జిగా చిలుకునూరి లక్ష్మిరాజం

**చొప్పదండి, అక్టోబర్ 26(ప్రజా జ్యోతి):** రాష్ట్ర బీసీ కులాల ఫెడరేషన్ చొప్పదండి నియోజకవర్గం ఇన్చార్జిగా చిలుకునూరి లక్ష్మిరాజం ఆదివారం నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు దుర్గారావు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకారం ప్రతి బీసీ ఫెడరేషన్ కోఆపరేటివ్ సొసైటీలకు 10 లక్షల చొప్పున సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తే ప్రభుత్వ ఉద్యోగాల్లో ఏబిసిడి గ్రూపుల ప్రకారం ఇస్తున్నట్లు రాజకీయ పార్టీలు కూడా ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యుగంధర్, రాష్ట్ర కార్యదర్శి మొలుమూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు

**- ఏనుగు మనోహర్ రెడ్డి**

**కొనరావుపేట:అక్టోబర్.26(ప్రజాజ్యోతి):**
కోనరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించారు పల్లిమక్త గ్రామంలో అలిపిరి హన్మయ్య ధర్మారం లో పొన్నం భూమయ్య ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు అతని వెంట పల్లిమక్త బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జిన్న అనిల్ కుమార్ ఉపాధ్యక్షులు నందగిరి రఘు గౌడ్ వంగాల శ్రీనివాస్ యూత్ అధ్యక్షులు జాగిరి కిరణ్ గౌడ్ నాయకులు ఎనగంటి కిషన్ నందగిరి భూమేష్ గౌడ్ చిద్రవేణి చందు ఎనగంటి ఆనందం చింతకుంట అనిల్ జిన్న బాను ఆకాష్ బన్నీ హమీద్ ధర్మారం గ్రామం పాక్స్ డైరెక్టర్



పొట్లపెల్లి సత్యనారాయణ రావు సిద్ధంశెట్టి శ్రీనివాస్ గుప్తా రాజు గోపి రాజేశం వంశీ ప్రణయ్ కిరణ్ తదితరులు ఉన్నారు.

# శాత్రాజుపల్లి మాదిగ సంక్షేమ సంఘం కార్యవర్గం ఎన్నిక

**-అధ్యక్షుడిగా గుడిసె శంకర్**

**వేములవాడ, అక్టోబర్ 26, (ప్రజాజ్యోతి):**
వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన శాత్రాజుపల్లి మాదిగ సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా నలుగురు పోటీ పడగా గుడిసె శంకర్ గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా గుడిసె దాసు, ప్రధాన కార్యదర్శిగా బండ మహేందర్, కోశాధికారిగా గుడిసె నాగరాజు, సంయుక్త కార్యదర్శిగా మల్లారం తిరుపతి ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు గుడిసె క్రాంతి, గుడిసె అనిల్ కుమార్, మోకేనపల్లి తిరుపతి, లింగంపల్లి దిలీప్ లు తెలిపారు. ఎన్నికైన సంఘ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులకు వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్



అధ్యక్షులు గుడిసె సదానందం, మాజీ అధ్యక్షులు గుడిసె మనోజ్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం సద్వినియోగం చేసుకోవాలి

**ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య**







**కొనరావుపేట: అక్టోబర్.26(ప్రజా జ్యోతి) :**
కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం సద్వినియోగం చేసుకోవాలని కోనరావుపేట ఏఎంసి చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అన్నారు కొనరావుపేట మండలంలోని వెంకట్రావుపేట కొండాపూర్ మరిమడ్ల నిమ్మపెల్లి సేవాలాల్ తండా బుక్యా రెడ్డి తండా ల్లో ప్యాక్స్ మరియు ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఏపీఎం సరస్వతి కోనరావుపేట సింగిల్ విండో చైర్మన్ బండ నరసయ్య ఏఎంసి వైస్ చైర్మన్ ప్రభాకర్ డైరెక్టర్లు లింబయ్య ప్రభాకర్ మల్లారెడ్డి నాయక్ నాగరాజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా జిల్లా నాయకులు భాస్కర్ సత్యం గొట్టే రుక్మిణి రవీందర్ సత్యం ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# నాగారం యువకుడి ఘన విజయం సబ్ రిజిస్ట్రార్‌గా ఎంపిక

**తల్లిదండ్రులకు సన్మానం గ్రామంలో ఆనందల వెల్లువ**

**కోనరావుపేట:అక్టోబర్.26(ప్రజా జ్యోతి):**
కోనరావుపేట మండలంలోని నాగారం గ్రామానికి చెందిన యువకుడు ఐలేని పజ్వాన్ రావు గ్రూప్%-××% పరీక్షల్లో అర్హత సాధించి సబ్ రిజిస్ట్రార్ అధికారిగా ఎంపిక కావడంతో గ్రామంలో ఆనందం వెల్లివిరిసింది.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, బంధుమిత్రులు కలిసి పజ్వాన్ రావును ఘనంగా సత్కరించారు. అలాగే ఆయన తల్లిదండ్రులు ఐలేని ఆనంద్ రావు, శోభ దంపతులను కూడా గ్రామస్థులు సన్మానించి అభినందనలు తెలిపారు.పజ్వాన్ రావు నిరుపేద కుటుంబానికి చెందినవాడు. ఆర్థిక ఇబ్బందులు



ఎదురైనా పట్టుదలతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగాడు.పజ్వాన్ రావు మాట్లాడుతూ పరిస్థితులు ఎంత కష్టమైనా మనం కష్టపడితే విజయాన్ని సాధించవచ్చు. నా విజయానికి నా తల్లిదండ్రుల త్యాగం, నమ్మకం ప్రధాన బలం" అని పేర్కొన్నారు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుండి ఇంత ఉన్నత స్థాయికి ఎదిగిన పజ్వాన్ రావు యువతకు ఆదర్శం. ఆయన విజయం నాగారం గ్రామనికి గర్వకారణం అని తెలిపారు.

# ఎన్నికల లబ్ధి కోసమే కాంగ్రెస్ పై నిందలు

**-వ్యక్తిగత విమర్శలు చేయడం సిగ్గుచేటు -శ్రీధర్ బాబు పై అనవసరపు వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం**

**-రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

**గోదావరిఖని , అక్టోబర్ 26(ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికలలో లబ్ధి పొందడానికే బిఆర్ఎస్ నాయకులుకాంగ్రెస్ పార్టీ నాయకులపై నిందలు మోపుతున్నారని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆరోపించారు ఆదివారం గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మంత్రి శ్రీధర్ బాబు తోపాటు కుటుంబ సభ్యులపై వ్యక్తిగత విమర్శలు చేయడం సిగ్గుచేటనిమండిపడ్డారు.రాష్ట్రఅభివృద్ధితోపాటురామగుండం,మంథని నియోజకవర్గాల అభివృద్ధికి నిరంతరం నిబద్ధతతో కృషి చేస్తున్న మంత్రిపై విమర్శలు చేస్తే ప్రజలు ఊరుకోరని హెచ్చరించారు.మంత్రి కార్యాలయంలో రూ.కోట్ల అవకతవకలు జరిగాయని నిందలు వేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.బిఆర్ఎస్ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రులకు గాని ఎమ్మెల్యేలకు గాని కనీసం అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేదని ఇప్పుడు మంత్రి ఆఫీసు అర్ధరాత్రి వరకు తెరిచి ఉంటుందని విమర్శలు చేయడంలో అర్థం లేదన్నారు.మంత్రి శ్రీధర్ బాబు లెటర్ ప్యాడ్ పై పూరి ఫోర్జరీ సంతకం ఫోర్జరీ అయిందనితెలిసిఓఎస్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని,దీనిపై



కూడా రాద్ధాంతం చేయడం బిఆర్ఎస్ దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు.మెడికల్ కళాశాలలో డబ్బులు తీసుకుని ఉద్యోగాలుఇచ్చారనిఆరోపణలుచేయడంసరికాదన్నారు.దమ్ముంటే తాము డబ్బులు తీసుకున్నట్లు నిరూపించాలని రాజ్ ఠాకుర్ సవాల్ విసిరారు.ఇప్పటికైనా గులాబీ నాయకులు తమ వైఖరి మార్చుకోవాలని నోరు అదుపులో పెట్టుకుని విమర్శలు చేయాలని లేని పక్షంలో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.విలేకరుల ఈ సమావేశంలో నాయకులు కాల్వ లింగస్వామి,బొంతలరాజేష్,మహంకాళిస్వామి,యుగంధర్,ముస్తఫా,దూళికట్ట సతీష్.పీక అరుణ్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి

**-విద్యార్థులకు వాలీబాల్ కిట్ అందజేత-విద్యా కమిటీ మాజీ చైర్మన్ తిరుపతి యాదవ్**

**కోనరావుపేట: అక్టోబర్.26(ప్రజా జ్యోతి):** విద్యార్థులకు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని, ఆటలతో శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత లభిస్తుందని విద్యా కమిటీ మాజీ చైర్మన్ వీర బోయిని తిరుపతి యాదవ్ అన్నారు.

కొనరావుపేట మండలం కొలనూరు గ్రామంలో ఆదివారం నాడు విద్యార్థులకు 2500 రూపాయల విలువగల వాలీబాల్ మరియు నెట్టు పిల్లలకు అందజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను విద్యతోపాటు క్రీడల్లో కూడా ప్రోత్సహించాలన్నారు.

విద్యార్థులు జాతీయస్థాయి క్రీడల్లో రాణించడానికి వ్యాయామ ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని అన్నారు.

# ఉచిత మధుమేహం రక్తపోటు పరీక్షలు

**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 26( ప్రజాజ్యోతి):** లయన్స్ డయగ్నస్టిక్ అండ్ సీటీ స్కాన్ సెంటర్, లయన్స్ డిస్ట్రిక్ట్ 320%+% సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహం రక్తపోటు పరీక్షా శిబిరం శాతవాహన విశ్వవిద్యాలయం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం పరిసర ప్రాంతాలలోని వాకర్లు నివాసులు చురుకుగా పాల్గొన్నారు. 80 మందికి మధుమేహం, రక్తపోటు పరీక్షలు నిర్వహించారు.ట్రస్ట్ చైర్మన్ లయన్ హెచ్. రాజిరెడ్డి మాట్లాడుతూలయన్స్ డయగ్నస్టిక్ అండ్ సీటీ స్కాన్ సెంటర్ లో అత్యాధునిక యంత్రాలతో అత్యల్ప ధర నాణ్యమైన పరీక్షా సేవలు, అన్ని రకాల సి టి స్కాన్ సేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. నవంబర్ నెలను ప్రపంచ మధుమేహ అవగాహన నెలగా జరుపుకుంటామని అపార్ట్మెంట్స్ గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఇలాంటి ఉచిత పరీక్షా శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం గోల్డెన్




శాతవాహన, బాలాజీనగర్, శ్రీనిధి, శాతవాహన, రాజరాజేశ్వరి, స్మార్ట్ సిటీ లయన్స్ క్లబ్లతో కలిసి నిర్వహించగా, రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి వి. రాధాకృష్ణా రెడ్డి ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి శస్త్ర చికిత్సలు

**జగిత్యాల టౌన్, అక్టోబర్ 26,ప్రజాజ్యోతి:** జగిత్యాల పావని కంటి ఆసుపత్రి ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 14 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.అనంతరం వారికి ఉచిత కంటి అద్దాలు,మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డా.విజయ్,నాయకులు క్యాదసు నాగయ్యా చిర నరేష్,అంకం సతీష్ జైరాం సురేష్ శంకర్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఏఐటీయూసీ కార్యవర్గం ఎన్నిక




**వేములవాడ, అక్టోబర్ 26, (ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏఐటీయూసీ 4వ మహాసభ, వేములవాడలోని గుమ్మి పుల్లయ్య భవన్ లో నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిధులుగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎం నర్సింహాన్న, సీపీఐ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సుదర్శన్, తెలంగాణా బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు, ఏఐటీయూసీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పిట్టల సమ్మయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏఐటీయూసీ 1920 అక్టోబర్ 31న స్థాపించిన నాటినుండి నేటి వరకు ఈ జిల్లాలో రాష్ట్ర, కేంద్ర, ఏఐటీయూసీ నాయకులు సహకారం తో ఎన్నో పోరాటాలు చేసి, కొన్ని విజయాలు, హామీలు అమలు చేసుకున్నానీ అన్నారు. భవిష్యత్తులో అన్ని రంగాల కార్మిక వర్గాలను కలుపుకొని భవిష్యత్తు పోరాటానికి ఈ సందర్భంగా నూతన కార్యవం ఎన్ను కున్నారు. అధ్యక్షులుగా అజ్జ వేణు, ప్రధాన కార్యదర్శి కడారి రాములు ఉపాధ్యక్షులు కేవి అనసూర్య, పందుల మల్లేశం, దుండ్రపెల్లి రవీందర్, వడ్లూరి కేతవ్వ, గాజుల రాధ, కోశాధికారి బచ్చుపల్లి శంకర్, సహాయ కార్యదర్శిగా మీసం. లక్ష్మన్, గాజుల పోశెట్టి, భూంపెల్లి భూంరెడ్డి, అనవేణి భూదన్న, శ్రీరామ్ నర్సయ్య, కౌన్సిల్ సభ్యులుగా పండుగ పోచమల్లు, ఎల్ల దేవరాజు, కట్కూరి రాజేశ్వరి, ఈసరి. దేవయ్య, తాళ్లపెల్లి. రాములు, ఎదురుగట్ల. మమత, చొప్పరి. అంజలి, ఓరుగంటి. శ్యామల, కొండికోప్పుల పద్మ, సుంకణపెల్లి శాంత, సామనపెల్లి. జ్యోతి, బీరేటి. లక్ష్మి, మల్లమారి సుధారాని, సుంకపాక పుష్ప, మండలలీలావతి, ములుగు పద్మ, కన్నం రజిత, నర్సింగోజీ. మారుతి, గాజుల వజ్రవ్వ, కుక్కురి మంగ, కొత్తపెల్లి రవి, డప్పు. స్వామి, బర్ర రాజయ్య, మెతుకు లచ్చయ్య, సురువు మొదయ్య, లింగంపల్లి సుమలత తదితరులను ఎన్నుకున్నారు. భవిష్యత్తులో 3 సంవత్సరాల పాటు అన్ని రంగాల కార్మికుల కోసం, హక్కుల కోసం ఉద్యమిస్తారని తెలిపారు.

# ఉత్సాహాన్ని నింపిన సైక్లింగ్ ఎంపిక పోటీలు

**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 26( ప్రజాజ్యోతి):**



సైక్లింగ్ చేయడం వలన ఎన్నో లాభాలు చేకూరుతాయని ముఖ్యంగా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడుపుతారని కొత్తపల్లి సీఐ బిల్లా కోటేశ్వర్ అన్నారు. కరీంనగర్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ కెప్టెన్ బి మ.మధుసూదన్ రెడ్డి , కార్యదర్శి సురభి వేణుగోపాల్ ఇతర ప్రతినిధులతో కలిసి స్థానిక శాతవాహన విశ్వవిద్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైక్లింగ్ ఎంపిక పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైకిల్ క్రీడకు చాలా ప్రత్యేకత ఉన్నదని సైక్లింగ్ చేయడం వలన ఆరోగ్యంగా ఉండటమే కాకుండా పరోక్షంగా సమాజానికి సేవ అందించగలుగుతామని వారు తెలిపారు.నేడు ప్రపంచవ్యాప్తంగా కాలుష్యం మహమ్మారి భయభ్రాంతులకు గురి చేస్తున్నదని చాలా ఆలోచించే అటువంటి విషయమని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ కాలుష్య రహిత సమాజ నిర్మాణానికి చేయూతనివ్వాలని మరియు కృషి చేయాలని కోరారు.కరీంనగర్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ కార్యక్రమాలు చాలా ప్రశంసనీయమని కొనియాడారు.విజేతలందరికీ అసోసియేషన్ ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్రస్థాయి పోటీలలోను జయకేతనంఎగురవేయాలని ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పాఠశాలల యజమాన్యాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోరుట్ల, మెట్ పల్లి మున్సిపాలిటీలకు


# భారీ మొత్తంలో నిధుల మంజూరు

- కోరుట్ల,మెట్ పల్లి ఒక్కో మున్సిపాలిటీకి 18 కోట్ల 70 లక్షల రూపాయల నిధులు మంజూరు
- మొత్తం 37 కోట్ల 40 లక్షల రూపాయల నిధులు
- నిధుల మంజూరు విషయమై పలుమార్లు ముఖ్యమంత్రితో చర్చించిన జువ్వాడి నర్సింగరావు
- నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలియజేసిన జువ్వాడి



**కోరుట్ల అక్టోబర్ 26 ప్రజాజ్యోతి:** కోరుట్ల నియోజకవర్గ పరిధిలో గల కోరుట్ల,మెట్ పల్లి మున్సిపాలిటీల అభివృద్ధి కోసం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు నిధులు మంజూరు చేయాలని కోరుతూ పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యుఐడిఎఫ్ పథకంలో భాగంగా ఒక్కో మున్సిపాలిటీకి 18 కోట్ల 70 లక్షల రూపాయల నిధులు మంజూరు కాగా రెండు మున్సిపాలిటీలకు 37కోట్ల 40 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగింది అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని జువ్వాడి నర్సింగరావు తెలిపారు. వార్డుల అభివృద్ధి సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం మున్సిపాలిటీలకు భారీ మొత్తంలో నిధులు మంజూరు చేయడం జరిగిందని మున్సిపాలిటీలోని వార్డులలో ఏ సమస్య ఉన్నా ఇట్టి నిధుల ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నియోజకవర్గ సమస్యలపై పలుమార్లు అధికారులతో చర్చించి దానికి అనుగుణంగా మున్సిపాలిటీలకు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో కోరుట్ల నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరులో కూడా పూర్తిగా విఫలమైందన్నారు కోరుట్ల మున్సిపాలిటీలో కేవలం 80 ఇండ్లు మాత్రమే నిర్మించి అవి కూడా వారి కార్యకర్తలకే కేటాయించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కోరుట్ల నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు 3000 ఇందిరమ్మ ఇండ్లకు ప్రొసిడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తూ ముందుకు సాగుతుందని మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని అలాగే రేషన్ దుకాణాల ద్వారా అర్హులైన రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో గడిచిన 20 నెలల వివదిలో సుమారు 5 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేద మధ్యతరగతి ప్రజలు అనారోగ్య సమస్య వల్ల ఆసుపత్రిలో చేరి వైద్య నిమిత్తం ఖర్చయిన డబ్బులను ముఖ్యమంత్రి సహాయని ద్వారా అందజేయడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడు పేద మధ్యతరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు.

## మున్నూరు కాపు జిల్లా, మండల ముఖ్య నాయకుల సమావేశం



**వేములవాడ, అక్టోబర్ 26, (ప్రజాజ్యోతి):** వేములవాడ మున్నూరు కాపు నిత్యాన్నదాన భవనములో మున్నూరు కాపు కుటుంబ సభ్యత్వం నమోదు కార్యక్రమం, జిల్లా కమిటీ అనుబంధ సంఘాలు ఏర్పాటు కోసం జిల్లా మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూరగాయల కొమురయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పొంశెట్టి, శంకర్, మున్నూరు కాపు జాతీయ అధికార ప్రతినిధి చిలుక రమేష్, వేములవాడ పట్టణ అధ్యక్షులు ఇప్పపూల అజయ్, జిల్లా యూత్ ప్రెసిడెంట్ మారం కుమార్, తెలంగాణ రాష్ట్ర కార్మిక సంఘం రాష్ట్ర కన్వీనర్ నామాల పోశెట్టి, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, సెస్ డైరెక్టర్లు రామతీర్థపు రాజు, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కోయినేని బాలయ్య, స్టేట్ మహిళా సంఘం జాయింట్ సెక్రటరీ బొమ్మ భాగ్యలక్ష్మి, స్టేట్ మహిళా వైస్ ప్రెసిడెంట్ న్యాజెట్టి వాణి, ద్వారక శ్రీదేవి, స్టేట్ సెక్రటరీ ముప్పిడి సునంద, జిల్లా మహిళ వైస్ ప్రెసిడెంట్ కొండా పావని, జిల్లా మహిళా జనరల్ సెక్రటరీ పుల్కం ఇందిర, సెక్రటరీ బొందిల వనజ, పట్టణ మండల రూరల్ అర్బన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగాకొండ దేవయ్య మాట్లాడుతూ త్వరలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## గల్ఫ్ బాధితుడు బాలసాని సతీష్ స్వదేశం చేరుకోనున్నాడు



**తంగళ్ళపల్లి అక్టోబర్ 26:(ప్రజా జ్యోతి):** తంగళ్లపల్లి మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన బాలసాని సతీష్ స్వదేశం చేరుకోనున్నాడు. పొట్టకూటి కోసం రెండు నెలల క్రితం మస్కట్‌కు ఉపాధి కోసం వెళ్లిన సతీష్ ఏజెంట్ మోసానికి గురయ్యాడు. కంపెనీలో తక్కువ వేతనం, అధిక పని భారంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ఆయన స్వదేశం రావాలని చెప్పగా, యజమానులు పాస్‌పోర్ట్‌ను స్వాధీనం చేసుకున్నారు.తాను ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో ఈ విషయం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దృష్టికి వెళ్లింది. వెంటనే స్పందించిన కేటీఆర్ ఈ నెల 12న మస్కట్‌లోని ఎంబసీకి లేఖ రాసి, సతీష్‌ను క్షేమంగా స్వదేశానికి రప్పించేందుకు న్యాయ సహాయం అందించాలని కోరారు.మస్కట్‌లోని సామాజిక సేవా కార్యకర్త షేక్ అహ్మద్ ఎంబసీ అధికారులతో, కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించారు. దాంతో కంపెనీ యాజమాన్యం పాస్‌పోర్ట్‌ను తిరిగి ఇచ్చింది.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆర్థిక సాయం అందించి, సతీష్ విమాన టికెట్ ఖర్చును భరించారు. ఆదివారం రాత్రి సతీష్‌ను ఫ్లైట్‌లో ఎక్కించనున్నారు. సోమవారం తెల్లవారుజామున హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ చేరుకోనున్నారు.బాధితుడు సతీష్ కేటీఆర్‌కు, సామాజిక సేవా కార్యకర్త షేక్ అహ్మద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## బాలనగర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**వేములవాడ,అక్టోబర్ 26, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణం బాలనగర్ గ్రామంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ ప్రారంభించారు. సంద ర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా కొనుగోలు జరగాలన్నారు. రైతులను ఎవరైనా ఇబ్బంది పడితే వెంటనే సమాచారం ఇవ్వాలనీ, ఎవరైనా అవినీతికి పాల్పడితే సహించేది లేదని కఠిన హెచ్చరిక జారీ చేశారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి రైతు కష్టం ఫలించేలా చర్యలు కొనసాగుతున్నాయనీ, రైతు సంతోషంగా ఉండడమే తెలంగాణ అభివృద్ధికి మూలం అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని వారన్నారు. 53 అందించి రైతులు అన్ని విధాలుగా ఆదుకోవడం జరుగుతుందని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీకి రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరు అండగా ఉండి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ఈ ప్రభుత్వం తడిచిన ప్రత్యామ్నాన్ని ఆరబెట్టి పరికరాన్ని అందించడం జరిగిందని ఎవరికైనా కావాలంటే ఆ పరికరాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా ప్రతి రైతుకు విజ్ఞప్తి చేస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరవెంకటస్వామి, డైరెక్టర్లు ఖమ్మం గణేష్, కత్తి కనకయ్య, విద్యాసాగర్ ,పరశురాం నాయకులు కూరగాయల కొమరయ్య, సంఘ స్వామి యాదవ్, తోట రాజు, పులి రాంబాబు, అన్నారం శ్రీనివాస్, పుల్కం రాజు, పీర్ మహమ్మద్, దాడి మల్లేశం, అంబాటి చందు, సాయిని అంజయ్య, కుతాడి రాజేశం, కొక్కుల బాలు, కొండ శేఖర్, నాగుల విష్ణు, రమేష్, గంటల ప్రకాష్, బాబున్, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి రద్దు

### ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ -26 (ప్రజా జ్యోతి ):** జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం 27 వ తేదీన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం నిర్వహించే ఆడిటోరియంలో 4 మద్యం దుకాణాల టెండర్ కు సంబంధించిన లక్కీ డ్రా ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజలు గమనించాలని ఆమె సూచించారు.

## పాము కాటుతో చిన్నారి మృతి



**వేములవాడ, అక్టోబర్ 26, (ప్రజాజ్యోతి):** చందుర్తి మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చేకుట రమేష్ సుమలతల కూతురు వేదాన్ని పాముకాటుకు గురై మృతి చెందింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం చిన్నారి శనివారం రాత్రి 8.30 సమయంలో ఇంటి ముందు ఆడుకుంటూ ఉండగా, ఒక్కసారిగా పాప ఏడవడంతో, పాప కాలి వేళ్ల వద్ద రక్తస్రావం గమనించింది. విషపురుగు కుట్టిందనే ఆలోచనతో వేములవాడ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పాపనీ పాము కాటు వేసిందని, పాప పరిస్థితి విషమంగా ఉన్నదని ఎల్లారెడ్డిపేట లోఉన్న ఆస్పత్రికి తీసుకెళ్ళాలని సూచించారు అంబులెన్సులో పాపని తీసుకుని వెళుతుండగా, మార్గ మధ్యలో చనిపోయిందని తెలిపారు. పాప తండ్రి రమేష్ ఉపాధి నిమిత్తం గత ఆరు నెలల క్రిందట జీవనోపాధి కోసం దుబాయ్ వెళ్ళాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు చందుర్తి ఎస్సై రమేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

# నేరాలను అరికట్టాలంటే సీసీ కెమెరాలతోనే సాధ్యం

**సీసీ కెమెరాలను బహుకరించిన వ్యక్తులను అభినందించిన ఎస్సై రవికుమార్**

**ముత్తారం అక్టోబర్ ,26 (ప్రజా జ్యోతి):** మండలంలో ఇటీవల జరుగుతున్న నేరాలను దృష్టిలో ఉంచుకొని ముత్తారం ఎస్సై ఎన్ రవికుమార్ పలుమార్లు సీసీ కెమెరాలు పై ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపిన సందర్భంగా మిర్చి వ్యాపారులు కెమెరాలను సొంత ఖర్చులతో ఏర్పాటు చేశారు.ప్రస్తుతం జరుగుతున్న వివిధప్రాంతల నుండి వచ్చి గుర్తు తెలియని వ్యక్తులు మండలంలోని గ్రామాలలో ఎవరు లేని ఇంట్లో, రోడ్ పై వెళ్ళుతున్న ఆడ వారి మేడలోనుండి బంగారపు అభరణాలు




దొంగమాతనాల చేస్తున్న కారణంగ, నేరాల నియత్రణ కొరకు ప్రజల యెక్క భద్రత గురించి దృష్టిలో ఉంచి ముందస్తుగ కాసర్లగడ్డ సెంటర్లో ఎస్సై ఎన్, రవికుమార్, గ్రామంలోని మిర్చి వ్యాపారులు మారం శ్రీను, దేవేందర్ రెడ్డి, మరియు స్థానిక నాయకులు గాద శ్రీనివాస్, రాజు అను వారి సహకారంతో మూడు కెమెరాలను అమర్చినారు. ఈ సందర్భంగా వారిని మండల ప్రజల తరపున అభినందించారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు**

**వేములవాడ, అక్టోబర్ 26, (ప్రజాజ్యోతి):** వేములవాడ రూరల్ మండలంలోని బొల్లారం గ్రామ పాక్స్ సెంటర్ ను వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా రొండి రాజు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ కార్ర్యమంలో వేములవాడ రూరల్ ఎమ్మార్వో, ఈఏవో, వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వకుళభరణం శ్రీనివాస్,మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్, వేములవాడ రూరల్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఆదిల్ పాషా,బొల్లారం గ్రామ మాజీ సర్పంచ్ ఇరువాల మల్లేశం, మాజీ ఎంపీటీసీ గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు



కైలాసం,శ్రీనివాస్ గౌడ్ ,దశరథం, మార్కెట్ కమిటీ డైరక్టర్లు ,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**5లక్షల కేటాయించిన మంత్రి పొన్నంకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు**

**చిగురుమామిడి అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి):** ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఓపెన్ జిమ్ లను అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేస్తుందని,ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఓగులాపూర్ గ్రామంలో 5లక్షల రూపాయలతో నిర్మించిన ఓపెన్ జిమ్ ను ఆదివారం కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఓపెన్ జిమ్ ను నిర్మించడం సంతోషంగా ఉందని గ్రామస్తులు తెలిపారు.ఓగులాపూర్ గ్రామానికి 5లక్షల రూపాయలు మంజూరు చేసి ఓపెన్ జిమ్ ను నిర్మించినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ కు,మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డికి, సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు వారు ధన్యవాదాలు తెలిపారు.ప్రజలు ప్రతిరోజూ



వాకింగ్,వ్యాయామం చేయడానికి ఓపెన్ జిమ్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని వెల్లడించారు.ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం అరగంటపాటైనా వ్యాయామం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ బోయిని శ్రీనివాస్,మాజీఉపసర్పంచ్ కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బద్దం నారాయణ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎంద్రా అనిల్,ఏలేటి వెంకటరెడ్డి,పాలకేంద్రం చైర్మన్ కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కవ్వంపల్లి రవి,గడ్డం చంద్రారెడ్డి,బూడిద వెంకట్, ముసుకు తిరుపతిరెడ్డి బద్దం అనంతరెడ్డి బద్దం నారాయణరెడ్డి సుధాకర్ రెడ్డి బూడిద మహిపాల్, కురుమ ఒదయ్య, కవ్వంపల్లి రాములు,బోయిని కొమరయ్య, ఇల్లెందుల రాజు,బద్దం రాజేశ్వర్ రెడ్డి,కొమరయ్య,బొమ్మగాని పరశురాములు గౌడ్,కళ్లెం రాజేశ్వర్ రెడ్డి,బూడిదల శేఖర్,పో రెడ్డి రాజిరెడ్డి, గ్రామస్తులు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నిరంగాల్లో పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

**-పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీ**

**పెద్దపల్లిజిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), అక్టోబర్26:** ఒకప్రాంతం అభివృద్ధి చెందాలంటే రోడ్లు, రైల్వే, విమాన సర్వీసు సేవలు విస్తృతంగా ఉన్నప్పుడే సాధ్యపడుతుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీక్రిష్ణ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆదివారం పెద్దపల్లి నూతన ప్రెస్ క్లబ్బును సందర్శించిన ఆయన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఎన్నికల నాటినుంచి నేటివరకు ప్రభుత్వ పనితీరుని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో టూరిజాన్ని అభివృద్ధి చేసినట్లయితే సందర్శకుల తాకిడి పెరుగుతుందని దీనివల్ల ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు పెట్టుబడులు వచ్చే అవకాశాలు




ఉంటాయన్నారు. పాలకుతి మండలం కన్నాల వద్ద చాలాకాలంగా పెండింగులో ఉన్న ఫ్లై ఓవర్ బ్రిడ్జీ నిర్మాణం జరిగితే వాహనదారులకు ఉపయోగపడుతుందని ఎంపి తెలిపారు. ఎంపికి జర్నలిస్టుల సన్మానం..నూతన ప్రెస్ క్లబ్ ఏర్పడ్డ తర్వాత మొదటిసారి వచ్చిన ఎంపి గడ్డం వంశీకి జర్నలిస్టులు ఘన స్వాగతం పలికారు. ప్రెస్ మీట్ అనంతరం ఆయనను సన్మానించారు. జర్నలిస్టులకు అందవలసిన సదుపాయాల గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

# నేడే మద్యం దుకాణాల టెండర్ లక్కీడ్రా

**-జిల్లాలో4 మద్యం దుకాణాలు మొత్తం 48**

**-గౌడ్లకు 9, ఎస్సీలకు 5 కేటాయింపు**

**-ఐడీఓసీలో ఏర్పాట్లు-జిల్లా ఎక్సైజ్ అధికారి రాధాకృష్ణారెడ్డి**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధిఅక్టోబర్ - 26 (ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2025- 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న 4 మద్యం షాపుల లక్కీ డ్రా సోమవారం 27వ తేదీన నిర్వహించనున్నట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి రాధాకృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో మొత్తం 48 దుకాణాలు ఉన్నాయని, వాటిలో గౌడ్లకు 9, ఎస్సీలకు 5 రిజర్వేషన్ ప్రకారం కేటాయించామని వెల్లడించారు. సెప్టెంబర్ 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరణ మొదలు పెట్టామని, దరఖాస్తులు ఈ నెల(అక్టోబర్) 23వ తేదీ వరకు స్వీకరించామని తెలిపారు. మొత్తం దరఖాస్తులు 1381 వచ్చాయని వెల్లడించారు.దుకాణాల లైసెన్స్ కేటాయించేందుకు లక్కీ డ్రాను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో రేపు సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి తీయనున్నట్లు వివరించారు. డిసెంబర్ 01వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాల కొనసాగనున్నాయని తెలిపారు.

# అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

**అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీ పట్టివేత**

**జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్**







**జమ్మికుంట, అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి)** :ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జమ్మి కుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు. ఆదివారం ఉదయం ఎలాంటి అనుమతులు లేకుండా మూడు ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుక ను తరలిస్తున్న కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామానికి చెందిన పుల్ల సురేష్, నెహ్రూ ప్రశాంత్, దండే బోయిన రాజు, బొచ్చు రాజకుమార్, బొచ్చు వెంకటయ్యలపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అర్ధరాత్రి లారీ ద్వారా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వీరమల్ల వినయ్, మడగొని అశోక్ వీరిని ఆర్గనైజ్ చేస్తున్నేస్తున్న జమ్మికుంట గ్రామానికి చెందిన జక్కెన సదానందం లపై కేసు నమోదు చేసినట్లు సిఐ పేర్కొన్నారు.

**అధికారులు హెచ్చరించిన ఆగని ఇసుక రవాణా..**

ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సంబంధిత శాఖ అధికారులు హెచ్చరించినప్పటికీ చట్టం మా చట్టం అంటూ కొంతమంది తమకున్న పలుకుబడిని ఉపయోగించి సమయపాలన పాటించకుండా ప్రతిరోజు అర్ధరాత్రి తర్వాత లారీల ద్వారా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అక్రమ రవాణా చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి లక్షలాది రూపాయలు గండి కొడుతున్నారు. ఈ విషయంపై ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిని ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఇసుక రవాణాను అడ్డుకుంటే లారీ తో తొక్కిస్తామని బెదిరింపులకు గురి చేస్తున్నట్లు స్థానిక ప్రజాప్రతినిధి ఒకరు తెలిపారు. ఆదివారం అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని ఆపి ప్రశ్నించినందుకు పరోక్షంగా ఒక ప్రజాప్రతినిధిని ఇసుక రవాణా చేస్తున్న స్థానికుడు బెదిరించినట్లు తెలిసింది. ఆ ప్రజా ప్రతినిధి ఫిర్యాదు మేరకే పోలీసులు రంగ ప్రవేశం చేసి లారీని పోలీస్ స్టేషన్ కి తరలించినట్లు సమాచారం.

# డ్రైనేజీ కబ్జా చేసి దర్జాగా భవన నిర్మాణం

## రోడ్డుపైకి మురికి నీరు- ఇబ్బందుల్లో ప్రయాణికులు



**జమ్మికుంట, అక్టోబర్26 (ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలోని శివాలయం వీధిలో గల ఓ ప్రైవేట్ ఆసుపత్రి నిర్వాహకుడు దర్జాగా ఆ ప్రాంతంలో ఉన్న డ్రైనేజీని పూర్తిగా కబ్జా చేసి దాని నుండి భవన నిర్మాణం చేపడుతున్నారు. డ్రైనేజీ ని కబ్జా చేయడంతో ఆ మార్గంలో ఉన్న మురికి నీరు అంతా రోడ్డుపైకి వచ్చి చెరువును తలపించేలా ఉంది. ప్రతినిత్యం ఆ మార్గం గుండా వందలాదిమంది శివాలయంతో పాటు పాఠశాలకు ఆసుపత్రికి వెళుతూ ఉంటారు. అంతేకాకుండా భవన నిర్మాణానికి సంబంధించిన సామాగ్రిని సైతం ఎలాంటి అనుమతులు లేకుండా రోడ్డుపైనే పెట్టడం వల్ల వాహదారులు ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. గత కొద్ది మాసాలుగా ప్రవేట్ ఆసుపత్రి నిర్వాహకుడు తన భవన నిర్మాణాన్ని డ్రైనేజీని కబ్జా చేసి నిర్మాణం చేపడుతున్నప్పటికీ మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి.

**అధికారుల పర్యవేక్షణ లోపమే కబ్జాలకు కారణం :**

జమ్మికుంట పట్టణ నడిబొడ్డులో ఉన్న కొండూరు కాంప్లెక్స్ లో ఎలాంటి అనుమతి లేకుండా డ్రైనేజీ కోసం ఏర్పాటుచేసిన కాల్వను పూర్తిగా మూసివేసి ఒక ప్రైవేటు ఆసుపత్రి నిర్వాహకుడు యదేచ్ఛగా భవన నిర్మాణం చేపడుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల బిజెపి నాయకులు దొంతర వేణి రమేష్ యాదవ్ అధికారుల పనితీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు. ప్రతినిత్యం ఆ మార్గం గుండా వెళ్లే ప్రయాణికులు సైతం భవన నిర్మాణానికి సంబంధించిన వస్తువులు రోడ్డుపైనే పడడం వల్ల పిల్లలు ఆసుపత్రికి వచ్చే తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



# సమాన హక్కులు కల్పించాలి

## సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకుడు మార్షల్ దుర్గం నగేష్




**ఎన్టిపిసి,( ప్రజా జ్యోతి) అక్టోబర్ 26:** ఏజెన్సీ ప్రాంత ఎస్సీలకు ఎస్టీలతో సమానంగా రాజ్యాంగ హక్కులు కల్పించాలని ఏజెన్సీ షెడ్యూల్ కులాల హక్కుల పోరాట ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్, సమత సైనిక దళ్ రాష్ట్ర నాయకుడు మార్షల్ దుర్గం నగేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్ లోని గాజుల రామారంలో ఏజెన్సీ షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడ రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఏజెన్సీ షెడ్యూల్డ్ కులాల రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథులుగా జాతీయ కమిటీ చైర్మన్ జే బి రాజు, వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మెర శ్రీనివాస్ లతో కల్సి హాజరై మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో స్వాతంత్ర్యానికి పూర్వం నుండి నివసిస్తున్న షెడ్యూల్డ్ కులాల ప్రజలకు పుట్టిన భూమిపై హక్కులు లేక, రాజకీయ రిజర్వేషన్ లేక, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఆర్థికంగా,సామాజికంగా,రాజకీయంగా అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.సాగుభూములకు హక్కు పత్రాలు లేకపోవడం తో రైతు బంధు, రైతు బీమా, సబ్సిడీ విత్తనాలు, బ్యాంక్ రుణాలు పొందలేక పోతున్నారన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఉమ్మడి ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్, మహబూబ్ నగర్ జిల్లాలో సుమారు 12 లక్షల మంది స్వతంత్ర దేశంలో పరాయి దేశస్తులు గా, వలస వాదులుగా బతకాల్సి వస్తుంది అన్నారు, భారత రాజ్యాంగంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశంలో పుట్టిన ప్రతి పౌరునికి కూడు గుడ్డ విద్య వైద్యం ఉపాధి మొదలైన సదుపాయాలు కల్పించినప్పటికీ ఈ దేశ ,రాష్ట్ర పాలకులు ఏజెన్సీ షెడ్యూల్డ్ కులాల ప్రజలకు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.నీళ్లు నిధులు, నియామకాలు, పాలన సౌలభ్యం కోసం ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడ్డ ఏజెన్సీ ప్రాంతం ఎస్సీ కులాలకు రాజ్యాంగపరమైన హక్కులు విద్యా, ఉద్యోగ, ఉపాధి రాజకీయపరమైన రిజర్వేషన్లు , నివాసం ఉంటున్న ఇంటిపై, సాగు భూములకు హక్కులు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు... కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఏజెన్సీ ప్రాంతం పేరుతో ఎస్సీ కులాలకు జరుగుతున్న అన్యాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలని కోరారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అంచెలంచెలుగా ఉద్యమం నిర్మాణంజరుగుతుందని తెలియజేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల కంటే అత్యధికంగా అభివృద్ధిలో వెనుకబడ్డది ఎస్సీ కులాలేననిఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడానికి ఎస్సీ కులాలంతా ఐక్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు .అతి త్వరలోనే రాష్ట్ర మంత్రుల దృష్టికి తీసుకపోవడానికి సమయత్తం అవుతున్నట్లు తెలియజేశారు.ఈ సమావేశంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ సయ్యద్ జహంగీర్ హుస్సేన్ , మరో రాష్ట్ర కన్వీనర్ అవిలయ్య, బాలరాజు,గౌడ ఐలయ్య,డాక్టర్ ఏ జేమ్స్,డాక్టర్ భూదాల అమర్నాథ్ ,సయ్యద్ ఉస్మాన్ హుస్సేన్,సుశీల కుమారి, చిలుముల ప్రశాంత్, చిలుముల భాస్కర్,బహుజన కళాకారుడు శంకర్,ఆర్ఎం రాజు, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

# మాన్ కీ బాత్ కార్యక్రమం



**కోనరావుపేట: అక్టోబర్.26(ప్రజా జ్యోతి):**

కొనరావుపేట మండలం వెంకట్రావు పేట గ్రామంలో బిజెపి నాయకులు మనకి బాత్ కార్యక్రమన్నీ వీక్షించారు ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ తన అమూల్యమైన సందేశాన్ని తెలియజేశారు ప్రియమైన దేశ ప్రజలకు మాన్ కీ బాత్ కార్యక్రమం అందరూ స్వాగతించాలని కొద్ది రోజుల క్రితమే దివాలి జరుపుకున్నామని ఇప్పుడు చాలామంది ప్రజలు చెట్ పూజను నిర్వహిస్తున్నారని ఇండ్లలో టేకువ తయారుచేసి అక్కడక్కడ ఘాట్లు తయారు చేస్తున్నారని తెలిపారు అలాగే ప్రతి చోట శ్రద్ధ ఆత్మీయత సాంప్రదాయాలు కనిపిస్తున్నాయని సూచించారు అలాగే కొమరం భీం గురించి ఆయన ఉద్యమ పటిమను కొనియాడారు 40 సంవత్సరాల వయసులోనే నిజాం పాలనలో చంపేశారని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టే రామ్ చంద్రం బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బైరగొని సురేష్ గౌడ్ తీగల రవీందర్ గౌడ్ బొల్లారం తిరుపతి గౌడ్ జింక వెంకటి లంబ వేణు వీర మల్లయ్య జలంధర్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏఐవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిగా

## బత్తుల మహేందర్ యాదవ్

**వేములవాడ, అక్టోబర్ 26, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణానికి చెందిన బత్తుల మహేందర్ యాదవ్ అఖిల భారత యాదవ మహాసభ రాజన్న సిరిసిల్ల ప్రధాన కార్యదర్శిగా నియామకం అయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు ఏటీ యాదవ్ ఆదివారం బత్తుల మహేందర్ యాదవ్ ను ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకంపై బత్తుల మహేందర్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు.




# అయ్యకు బువ్వ పెట్టని కొడుకులు

## అద్దె ఇంట్లో .అర్ధాకరితో. అలమటిస్తున్న రిటైర్డ్ సింగరేణి కార్మికుడు

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి (అక్టోబర్ 26):**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్ గ్రామానికి చెందిన మూల రాజయ్య 70 సంవత్సరాలు అనే సింగరేణి రిటైర్మెంట్ ఉద్యోగి కన్న కొడుకులు బాగోగులు పట్టించుకోక ఇంటి నుండి వెళ్లగొట్టడంతో. అద్దె ఇంట్లో. అర్ధాకరితో కాలం వెలదీస్తున్నట్లు బాధితుడు ఆదివారం రోజున విలేకరుల ముందు బోరున విలపించాడు.బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం. మూల రవి. మూల సదయ్య. మూల కృష్ణ. అనే ముగ్గురు కుమారులు ఉన్నారు. ఇందులో మూల సదయ్య మృతి చెందగా. ఈయన భార్య రజిత ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరిని పెంచి పెద్ద చేసి పెండ్లిలు చేసి ఆస్తిపాస్తులన్నీ పంచి ఇచ్చిన. ఇంతలో నా భార్య ఐలమ్మ మృతి చెందింది. ఇక నాకు కష్టాలు మొదలయ్యాయి. నా బాగోగులు చూసుకోవడం లేదని బాధితుడు వాపోయాడు. నా బాగోగులు చూసుకొని వారికి. నా ఆస్తులను అనుభవించే అధికారం లేదని. నేను పంచిన ఆస్తు లను. నాకు అప్పగించాలని. పలుసార్లు సంబంధిత అధికారులకు. ప్రజాప్రతినిధులకు. విన్నవించిన .పట్టించుకునే నాధుడు లేక గత ఏళ్ల నుండి ఈ దుస్థితిని అనుభవిస్తూనే ఉన్నానని బాధితుడు వాపోయాడు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు చర్య తీసుకొని నా ఇల్లును నాకు అప్పగించి నేను పంచించిన ఆస్తులను నాకు తిరిగి ఇప్పించే విధంగా చూడాలని. ఆయన అధికారులను పత్రిక ముఖంగా వేడుకుంటున్నాడు.



## తెట్టే కుంట తండా ప్రజలకు డీజే బాక్స్ పంపిణి

### ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి అక్టోబర్ 26 ప్రజా జ్యోతి:**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని తేట్టేకుంట తండా వాసులు,యువజన సంఘ సభ్యుల కోరిక మేరకు ఆదివారం డిజే బాక్స్ సెట్ అందించినట్లు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తెట్టే కుంట తండా గ్రామంలోస్థానిక యూత్ నాయకులు, మహిళల వినతి మేరకు తండాలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డీజే బాక్స్ సెట్ ను పంపిణి చేసినారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ గజావెల్లి ప్రసాద్, మండల పార్టీ ముఖ్య నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల మధుకర్ రెడ్డి, మండల పార్టీ నాయకులు వశపాక కుమారస్వామి, మైబు రెడ్డి, కోలా సంపత్, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, ఉబ్బని సింహాద్రి, చిలువేరు సాయి గౌడ్, గజావెల్లి రాజు, చందు లక్ష్మన్, ఎండీ యకూబ్, వశపాక విజయ్ స్థానిక నాయకులు అయిన తండా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బుగులోని జాతర అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**రేగొండ ప్రజాజ్యోతి అక్టోబర్ 26:**రేగొండ మండలంలోని తిరుమలగిరి



గ్రామ శివారులో వచ్చే నెల 5వ తేదీ నుండి జరిగే శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ప్రజల భాగస్వామ్యంతో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులు,కాంట్రాక్టర్లు మరియు సంబంధిత శాఖల అధికారులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాలు జారీ చేశారు. ఈరోజు ఆదివారం సాయంత్రం జాతర ప్రాంగణంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బుగులోని జాతర తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు,సందర్శకులు స్వామి వారిని దర్శించుకుని వారి మొక్కులు తీర్చుకుంటారన్నారు. జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం రహదారులు,తాగునీరు,విద్యుత్పారిశుధ్యం వంటి సదుపాయాలను మెరుగుపరచడం అత్యవసరమని పేర్కొన్నారు. జాతర సమయానికి ముందే అన్ని పనులు పూర్తవ్వాలనే ఉద్దేశ్యంతో ప్రతి రోజు పనుల పురోగతిని సమీక్షించనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ప్రజల సహకారంతో బుగులోని జాతరను రాష్ట్ర స్థాయి వేడుకగా మార్చే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రభుత్వాధికారులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు,మండల కాంగ్రెస్ నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

## నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన చీర్నేని రాజశేఖర్

**బీర్ పూర్, అక్టోబర్ 26, (ప్రజాజ్యోతి):**
బీర్ పూర్ మండల కేంద్రానికి చెందిన బడుగు బలహీన వర్గాలకు చెందిన బీసీ బిడ్డ చీర్నేని రాజశేఖర్ పటేల్ ఇటీవల విడుదలైన గ్రూప్ 2 ఫలితాలు ఎం.పి.ఓ ఉద్యోగం సాధించినందుకు జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో చీర్నేని రాజశేఖర్ ని ఆదివారం బీర్ పూర్ మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘ భవనంలో సన్మానించి అభినందించిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.గతంలో నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన చీర్నేని రాజశేఖర్ పటేల్ కు అభినందనలు తెలిపి తల్లిదండ్రుల కష్టానికి తగిన ఫలితం ఒక్క చదువుతూనే సాధ్యమవుతుందని అన్నారు. ఇప్పుడున్న యువత రాజశేఖర్ ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. తల్లిదండ్రులు ఇచ్చిన ఆస్తి కొన్ని రోజులే ఉంటుందని చదువు ఎప్పటికీ శాశ్వతంగా ఉంటుందని అన్నారు. పేదరికాన్ని నిర్మూలించేది చదువు ఒక్కటే అని అన్నారు.బీసీలు అందరూ ఐక్యంగా ఉండి బిసి రిజర్వేషన్ ల కోసం పోరాడాలని అన్నారు.ప్రతిభ ఉన్న మున్నూరు కాపు విద్యార్థులకు




మున్నూరు కాపు సంఘం తరపున ఎప్పుడు అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మున్నూరు కాపు అధ్యక్షుడు వోద్నాల రాజశేఖర్ పటేల్, మున్నూరుకాపు యువజన సంఘం అధ్యక్షుడు మ్యాడ శ్రీనివాస్ పటేల్, మాజీ ఎంపీపీ మసర్తి రమేష్, ఎర్ర నర్సన్న, లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ చైర్మన్ చీర్నేని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చిక్రం రవీందర్, రామచంద్రం, మాజీ ఉపసర్పంచ్ హరీష్, అప్పాల జలంధర్, చల్ల రాము, లక్ష్మణ్, చీర్నేని రవి, నూర వినోద్, చీర్నేని మహేష్ , మ్యాడ మహేందర్, అప్పాల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## శాలివాహన కుమ్మరి సంఘం ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన రాష్ట్ర నాయకులు పి ఎస్ ఆర్

### పోనుగోటి శ్రీనివాస రావు సొంత నిధులతో నిర్మించడం పట్ల గ్రామస్తుల హర్షం

**ఎండపల్లి, అక్టోబర్ 26 : (ప్రజాజ్యోతి):**
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం పాతగూడూర్ గ్రామంలో ఎంత ఎదిగిన సొంత గ్రామాన్ని మరువకుండా గ్రామాన్ని కంటికి రెప్పలా కాపాడుతూ స్వగ్రామా భివృద్ధి లో భాగంగా తన సొంత ఖర్చు నిధులతో శాలివాహన కుమ్మరి సంఘం ఫంక్షన్ హాల్ ను నిర్మించి వారికి అండగా నిలిచారు. అనుక్షణం ప్రజాసేవకై పరితపించే నాయకుడు వెల్గటూర్ మాజీ ఎంపీపీ రాష్ట్ర నాయకులు పోనుగోటి శ్రీనివాసరావు ఆదివారం రోజున పేద ప్రజలను శాలివాహన కుమ్మరి సంఘం ఫంక్షన్ హాలు ను ప్రారంభించారు. మాజీ సర్పంచ్ కొంగల చంద్రారెడ్డి మాట్లాడుతూ...మా గ్రామానికి 100 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించారని ఇన్ని ఇండ్లు ఏ గ్రామంలో రాలేదని అలాగే పి ఎస్ ఆర్ తన సొంత నిధులతో శాలివాహన కుమ్మరి సంఘం ఫంక్షన్ హాల్ను కట్టించి ఇచ్చారని తెలిపారు.అనంతరం పొనుగోటి శ్రీనివాసరావు మాట్లాడుతూ... 100 ఇండ్లు ఏ స్టేజిలో ఉన్నాయని ప్రజలను అడిగారు. కొంతమంది ఆర్థిక స్తోమత లేక కట్టుకోవడం లేదని మాజీ సర్పంచ్ చెప్పడంతో వారికి ఒక్కొక్కరికి ఇంటికి 200సిమెంటు బస్తాల చొప్పున నేను పంపిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శాలివాహన కుమ్మరి సంఘం అధ్యక్షులు గంగాధరి మల్లేశం,



ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి బాపు, ఉపాధ్యక్షులు రాజారపు శ్రీనివాస్, కోశాధికారి గంగాధరి సత్తయ్య, కార్యవర్గ సభ్యులు గంగాధరి మల్లేశం, గంగాధర్ శ్రీనివాస్, గంగాధర్ సాగర్, గంగాధర్ కొమురయ్య, తాళ్ల పెల్లి రవి, తాళ్ల పెల్లి స్వామి, గంగాధర్ వినయ్, గంగాధర్ తిరుపతి, గంగాధరి మల్లేశం, గంగాధరి నర్సయ్య, రాజారపు లక్ష్మణ్, గంగాధరి రవి, గంగాధరి రవీందర్, రాజారపు అంజయ్య, గంగాధరి శ్రావణ్, గంగాధర్ సందీప్, గంగాధరి కొమురయ్య, గంగాధరి గౌరవ్వతో పాటు మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## మన్నా చర్చ్ ప్రక్కన రేకుల షెడ్డు నిర్మాణానికి 50 వేల విరాళం

### -ఎస్సార్ అర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి అక్టోబర్ 26 ప్రజా జ్యోతి:**
వరంగల్ జిల్లా లోనిరాయపర్తి మండల కేంద్రంలో మన్న చర్చిలో రేకుల షెడ్ నిర్మాణనికి 50 వేల రూపాయలు విరాళంగా అంద చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం రాయపర్తి మండల కేంద్రంలోని స్థానిక క్రిస్టియన్ సోదరులు, మన్న చర్చి నిర్వాహకుల వినతి మేరకు మన్న చర్చి ని ఆదివారం సందర్శించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50,000 రూపాయలు విరాళం అందచేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు దీవెనలు మండల ప్రజలందరిపై ఉండాలని ఏసుక్రీస్తును ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ ముఖ్య నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్ రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, గ్రామ పార్టీ



అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, చర్చి ఫాస్టర్ నెల్సన్,మండల పార్టీ నాయకులు ఎండీ అక్బర్, ఎనగందుల యాదగిరి, పోగులకొండ వేణు, కోలా సంపత్, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, చిలువేరు సాయి గౌడ్, జీవన్, మైస వెంకటేశం, చందు లక్ష్మన్, పిరని రవీందర్, ఎండీ యకూబ్, ఐత జంపి,గుండె రాకేష్స్థానిక నాయకులు, క్రిస్టియన్ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.